విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక







| హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 27 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | జూలై 2024 | వెల : రూ 10/- |
|---|---|---|---|---|---|




# సిద్దిపేట జిల్లా



## సిద్దిపేట జిల్లా చరిత్ర




సిద్దిపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో ఒకటి.[2] సిద్దిపేట పట్టణం ఈ జిల్లాకు పరిపాలన కేంద్రం.2016 అక్టోబరు 11, న నూతనంగా ఏర్పడిన ఈ జిల్లాలో 3 రెవెన్యూ డివిజన్లు, 22 మండలాలు, నిర్జన గ్రామాలు (6) తో కలుపుకుని 381 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి.జిల్లాలోని 22 మండలాలలో (పాతవి 17 + కొత్తవి 5) పూర్వపు మెదక్ జిల్లాలోనివి పాతవి 13 మండలాలు, పూర్వపు కరీంనగర్ జిల్లా నుంచి 3 మండలాలు, పూర్వపు వరంగల్ జిల్లా నుండి ఒక మండలం మొత్తం 17 పాత మండలాలు కాగా, కొత్తగా ఏర్పడిన మండలాలు పూర్వపు మెదక్ జిల్లా గ్రామాల నుండి 4, పూర్వపు జిల్లా గ్రామాల నుండి 1 మొత్తం 5 కొత్త మండలాలతో కొత్త జిల్లాగా అవతరించింది.జిల్లాలో ఏర్పడిన కొత్త కలుపుకొని 499 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. 100శాతం వాక్సినేషన్ మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమంలో భాగంగా 2019 సంవత్సరానికి ప్రధానమంత్రి అవార్డును అందుకుంది.

## జిల్లా లోని మండలాల జాబితా

సిద్దిపేట గ్రామీణ మండలం
సిద్దిపేట పట్టణ మండలం
నంగునూరు మండలం
చిన్నకోడూర్ మండలం
తొగుట మండలం
దౌలతాబాద్ మండలం
మిరుదొడ్డి మండలం
దుబ్బాక మండలం

చేర్యాల మండలం
కొమురవెల్లి మండలం
గజ్వేల్ మండలం
జగ్దేవ్‌పూర్ మండలం
కొండపాక మండలం
ములుగు మండలం
మర్కూక్ మండలం *
వర్గల్ మండలం

రాయపోల్ మండలం
హుస్నాబాద్ మండలం
అక్కన్నపేట మండలం
కోహెడ మండలం
బెజ్జంకి మండలం
మద్దూరు మండలం
నారాయణరావుపేట మండలం
దూళిమిట్ట మండలం
అక్బర్‌పేట-భూంపల్లి మండలం*

- పునర్వ్యవస్థీకరణలో భాగంగా జిల్లాలో కొత్తగా ఏర్పడిన మండలాలు (5) గమనిక

- పునర్వ్యవస్థీకరణ తరువాత కొత్తగా ఏర్పడిన మండలాలు

**రెవెన్యూడివిజన్ లు**

1. సిద్దిపేట 2. గజ్వేల్ 3. హుస్నాబాద్

**దేవస్థానం - కొమురవెల్లి దేవస్థానం**



# శ్రీ తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి

Retrd.JUDGE

## కాంగ్రెస్ నాయకుడు

# ఆదివారం కాగజ్ నగర్ కు రానున్న ఎమ్మెల్సీ దండే విట్టల్




**ఆసిఫాబాద్, 07జూలై ప్రజా స్వేచ్ఛ-**
కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత మొదటిసారి సిర్పూర్ నియోజకవర్గ పర్యటనకు ఎమ్మెల్సీ దండే విట్టల్ వస్తున్నట్టు శనివారం కాంగ్రెస్ వర్గీయులు తెలిపారు. ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు అభిమానులు ఏర్పాట్లు చేస్తున్నారు. శు క్రవారం రాత్రి సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఆరుగురు బీ.ఆర్.ఎస్. ఎమ్మెల్సీ లు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. కాగా కాంగ్రెస్ లో కలిసాక మొదటి సారి ఎమ్మెల్సీ కాగజ నగర్ కు రానున్నారు.

## ఆసిఫాబాద్ లో భారీగా గుట్కా పట్టివేత



**ఆసిఫాబాద్, 07జూలై ప్రజా స్వేచ్ఛ-**
అసిఫాబాద్ లో గుట్కాను సమూలంగా రూపుమాపడమే తమ లక్ష్యమని జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాసరావ్ అన్నారు. శనివారం ఆసిఫాబాద్ సీఐ సతీష్, ఎస్ఐ ప్రవీణ్ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్- ఆదిలాబాద్ క్రాస్ రోడ్ వద్ద వాహన తణిఖీలు నిర్వహించారు. ఓమిని వ్యాన్లో ప్రభుత్వ నిషేధిత టుబాకో ను గుర్తించడం జరిగింది. టుబాకో విలువ రూ. 3,56, 000 ఉంటుందని, వాటిని సీజ్ చేసి నలుగురిపై కేసు నమోదు చేసినట్టు సీఐ సతీష్ వెల్లడించారు.

## తాగిన మత్తులో వ్యక్తి ఆత్మహత్య



**ఆసిఫాబాద్, 07జూలై ప్రజా స్వేచ్ఛ**
కేరమెరి మండలం పెద్ద కరంజివాడకు చెందిన రాథోడ్ టీకరం వద్ద కొడప మారుతి అనే వ్యక్తి పాలేరుగా పని చేస్తున్నాడు. మారుతికి తన భార్యతో 2నెలల క్రితం మనస్పర్ధలు రావడంతో ఆమె తన పుట్టింటికి వెళ్లింది. అప్పటి నుండి మారుతి మద్యానికి బానిసై శనివారం పరుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య మీరాబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కెసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గుంపుల విజయ్ తెలిపారు.

## చికిత్స పొందుతూ మరో అమ్మాయి మృతి



**ఆసిఫాబాద్, 07జూలై ప్రజా స్వేచ్ఛ**
గత ఐదు రోజుల క్రితం కాగజ్ నగర్ మండలం గజ్జిగూడలో భర్త వేధింపులు తాళలేక తల్లి, ముగ్గురు కూతురులు ఆత్మహత్యయత్నం చేసుకున్న ఘటనలో మరో కూతురు లక్ష్మి(21) శనివారం మంచిర్యాలలో మృతి చెందింది. గత రెండు రోజుల క్రితం భార్య అనిత(55), రమ్య(16) మృతి చెందిన విషయం తెలిసిందే. మరో కూతురు ఐశ్వర్య (14) పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్టు డాక్టర్లు వివరించారు.

# ఉద్యమ నేత డా.అశోక్ కి కోదండరాం సన్మానం





**-డాక్టరేట్ అందుకున్న వేళ ప్రత్యేక అభినందన**
**-గురువు కోదండరాం ఆశీర్వాదం తీసుకున్న డా.అశోక్**

**వనస్థలిపురం,ప్రజా స్వేచ్ఛ**
తెలంగాణ మలిదశ ఉద్యమంలో తనతో పాటు పోరాటాలు చేసిన ఉద్యమ నేత డాక్టర్ ఎర్రోళ్ల(ఎన్) అశోక్.. ప్రఖ్యాత ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా అందుకోవడం గొప్ప విషయమని తెలంగాణ జేఏసీ ఛైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఓయూ నుంచి ఇటీవలె డాక్టర్ అందుకున్న రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన డా.అశోక్ ని హైదరాబాదులోని తన నివాసానికి కోదండరాం పిలిచి శాలువతో ఆదివారం ఘనంగా సత్కరించారు. 'రాజకీయాల్లో వికలాంగుల ప్రత్యేక పాత్ర' అనే అంశంపై పరిశోధన చేసిన అశోక్ ని అభినందించారు. అదేవిధంగా రాజకీయంగా, సామాజికంగా భవిష్యత్తులో ఉన్న స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. వికలాంగుల చట్టం(2016)ను చట్టసభల్లో అమలుపరిచేలా కృషి చేయాలని కోదండరాంని అశోక్ కోరగా.. సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు అశోక్ తెలిపారు. అనంతరం తన గురువు కోదండరాంని డా.అశోక్ శాలువాతో సన్మానించి పాదాభివందనంతో ఆశీస్సులు అందుకున్నారు. అదేవిధంగా డ్రగ్స్, గంజాయి, మద్యం అనర్థాల పట్ల యువత, సమాజానికి అవగాహన కలిగే విధంగా పలు పత్రికలకు వ్యాసాలు రాస్తున్న యువ జర్నలిస్టు తలారి గణేష్ ని అభినందించారు. ఇటీవలే రాసినటువంటి 'పల్లెల్లో పాగా వేస్తున్న డ్రగ్స్, గంజాయి, మద్యం' అనే ఆర్టికల్ ని ఫోన్ లో చదివి.. ఇలాంటి మరిన్ని ఆర్టికల్స్ రాయాలన్నారు. వాటన్నింటిని ఒక పుస్తకం రూపంలో తీసుకురావాలని గణేష్ కి కోదండరాం సూచించారు. కార్యక్రమంలో జినుక గోవర్ధన్, మహేష్ గోపాల్, జిడిగే వెంకటేశ్వర్లు, ఎర్రోళ్ల రాకేష్ ఉన్నారు.

## వాంకిడి ఏఎస్సై మూగ జంతువుల పట్ల ప్రేమ, జాగ్రత్తలు



**ఆసిఫాబాద్, ప్రజా స్వేచ్ఛ**
వాంకిడి మండల పోలీస్టేషన్ ఏఎస్సై పోశెట్టి మూగ జంతువుల పట్ల జాగ్రత్తలు పాటించారు. శనివారం వాంకిడి హైవే రోడ్డుపై మూగ జంతువులు రోడ్డుపై మోహరించారు. ఇది గమనించిన వాంకిడి ఏఎస్సై పోశెట్టి రోడ్డు మీద పెద్ద వెహికల్స్ మూగ జంతువులను ఢీ కొడతాయని భావించిన ఆయన తక్షణమే ఆ మూగ జంతువులను పక్కకు తోలాడు. జంతువుల పట్ల ప్రేమ, జాగ్రత్తలు పాటించే ఇలాంటి పోలీస్ ఆఫీసర్ ఉండడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన్ను మండల ప్రజలు అభినందిస్తున్నారు.

## నేటి నుంచి పలు రైళ్ళు పునః ప్రారంభం



**ఆసిఫాబాద్, ప్రజా స్వేచ్ఛ**
కాగజ్ నగర్ నుంచి హైదరాబాద్ మధ్య గత నెల రోజులుగా నిలిపివేసిన రైళ్ళను ఆదివారం నుంచి పునరుద్ధరిస్తున్నట్లు రైల్వే అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. భాగ్యనగర్, ఇంటర్ సిటీ, కాగజ్నగర్ ఎక్స్ప్రెస్ తో పాటు పలు ప్యాసింజర్ రైళ్లు ఆదివారం నుంచి యథావిధిగా కొనసాగుతాయని పేర్కొన్నారు. గత నెల రోజుల నుంచి రైళ్లు నడవకపోవడంతో ఇబ్బంది పడిన ప్రజలకు ప్రయాణ కష్టాలు తీరనున్నాయి.

## కొమురం భీం జిల్లాలో అత్యధికంగా 9మి. మీ వర్షపాతం నమోదు



**ఆసిఫాబాద్, 07 జూలై ప్రజా స్వేచ్ఛ**
కొమురం భీం అసిఫాబాద్ జిల్లాలో గడిచిన 24 గంటల్లో 90 మీ.మీ. వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. జైనూర్ 13.(2) సిర్పూర్ 7.2 (4) ఆసిఫాబాద్ 0.4, కేరామెరి 4.8, వాంకిడి 15.4, కాగజ్ నగర్ 7.4, సిర్పూర్ (టి) 46.6, కౌటాల 22.4, చింతలమానేపల్లిలో 3.6, బెజ్జూర్ 3.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వెల్లడించారు.

## విష జ్వరాలు ప్రభలకుండా చర్యలు చేపట్టాలి



**ఆసిఫాబాద్, ప్రజా స్వేచ్ఛ**
శనివారం అసిఫాబాద్ కలెక్టరేట్లో వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు సంబంధిత అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కొమురంభీం జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. శనివారం కలెక్టరేట్లో ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ సంచాలకులు డా. రవీంద్రనాయక్, డీఎంహెచ్ తుకారాం, దీసీవో భిక్షపతితో కలిసి వ్యాధుల నియంత్రణ చర్యలపై సమావేశం నిర్వహించి మాట్లాడారు. మలేరియా, డయేరియా, ఇతర విష జ్వరాలు వ్యాప్త చెందకుండా నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు.

## బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం



**గుర్రంపోడు,జులై ప్రజా స్వేచ్ఛ**
మిర్యాలగూడ నందిపాడు శ్రీమన్నారాయణ గార్డెన్స్ నందు ఆదివారం శ్రీ శ్రీనివాస వైభోగం మరియు శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం ఎన్ఎస్పి క్యాంపు వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న సప్త కళ్యాణ మహోత్సవంలో భాగంగా ఏడుగురు దేవతల కళ్యాణాలు ఒకే సుముహూర్తానికి నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి హాజరైన 700 మంది భక్తులకు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి వీణ దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవం శ్రీమాన్ కొండపాక వెంకటాచార్యులు ఆధ్వర్యంలో వారి శిష్య బృందం చేత ఆలయ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మాజీ వైస్ ఎంపీపీ ఎడవల్లి దిలీప్ రెడ్డి, కలసాని చంద్రశేఖర్ యాదవ్, రాజయ్య,రామకృష్ణారెడ్డి, బాబు సాయి పేట గ్రామస్తులు, ఫౌండేషన్ సభ్యులు భరత్ తేజ తదితరులు పాల్గొన్నారు.

